నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
ఆదివారం 2 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## పారిశ్రామిక హబ్‌గా
# పశ్చిమ ప్రకాశం

- పరిశ్రమల స్థాపనకు కూటమి సన్నాహాలు
- నిరుద్యోగం, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అడుగులు
- లెదర్ పార్కుకు రూ.5.75 కోట్లు మంజూరు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు
- యడవల్లిలో పార్కుకు భూమి పూజ
- రూ.70 లక్షల వ్యయంతో ఒంగోలు టు నద్యాల రహదారి నుంచి ప్రాజెక్టుకు రోడ్డు శంకుస్థాపన
- పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: మంత్రి డాక్టర్ స్వామి
- మంత్రి స్వామి చొరవతోనే లెదర్ పార్కు రోడ్డు ఏర్పాటు: ఎమ్మెల్యే ముత్తుముల
- లెదర్ పార్కు ఏర్పాటుతో పశ్చిమ ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి: లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు



రాచర్ల, మేజర్‌న్యూస్ : పారిశ్రామికంగా ప్రకాశం జిల్లాను, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి శనివారం రాచర్ల మండలం యడవల్లిలో లెదర్ పార్కుకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఒంగోలు టు నంద్యాల రహదారి నుంచి ఈ ప్రాజెక్ట్ వరకు రూ.70 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ పేదలకు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు ఈ ఫుట్‌వేర్ పరిశ్రమ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. పరిశ్రమలను స్థాపించడం ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందన్నారు. అందుకు అనుగుణంగా ఇప్పటివరకు రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చినట్లు చెప్పారు. పునరుత్పాదన విద్యుత్ ప్రాజెక్టును కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కందుకూరు, రామయపట్నం ప్రాంతాలలో రిఫైనరీ ప్రాజెక్టలను కూడా ప్రారంభించిందన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 4 లక్షల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు, లిడ్ క్యాప్‌కు పూర్వవైభవం తీసురావడానికి ప్రభుత్వం చర్యలు

మిగతా 8లో



# కేంద్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు

- బడ్జెట్ అద్భుతమన్న టిడిపి, జనసేన, బిజెపి
- రాష్ట్రానికి, జిల్లాకు వరిగిందేమీ లేదన్న విపక్షాలు
- వ్యవసాయానికి, సామాన్యుడికి పెద్దపీట: ఎంపి మాగుంట
- అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్: ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం లోక్ సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమిలో పార్టీలు అద్భుతం అంటే విపక్ష, వామపక్ష పార్టీలు వైసిపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్)లు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రకాశం జిల్లాకు కూడా మొండి చేయి చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూలేని విధంగా ఏపి రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి బడ్జెట్ కేటాయించడం హర్షణీయమని టిడిపి, జనసేన, బిజెపి నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

### బడ్జెట్‌లో వ్యవసాయానికి, సామాన్యులకు పెద్దపీట: ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

వికాస్ భారత్ లక్ష్యంగా లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ. 50,65,345 కోట్లతో 8వసారి ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర వార్షిక బడ్జెటులో వ్యవసాయానికి మధ్యతరగతి వారికి పెద్ద పీట వేశారని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శనివారం ప్రకటన ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం పరిచారు. వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.1,71,437 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2.66,817 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ. 4.91,073 లక్షల కోట్లు, హోమ్ శాఖకు రూ. 2.33,211 లక్షల కోట్లు, విద్య, నైపుణ్యాభి వృద్ధికి రూ. 1.298,650 లక్షల కోట్లు,

మిగతా 3లో

# గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మీనోత్సవం

- 20 లక్షల చేపపిల్లలను విడిచిపెట్టిన మంత్రులు
- గుండ్లకమ్మ ప్రాజెక్టు ఎంతోమందికి జీవనాధారం
- ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు సర్వనాశనం
- ప్రాజెక్టు గేట్లు విరగగొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు లూటీ
- రూ. పది కోట్లు ఖర్చుతో గేట్లను అమర్చుతోన్న కూటమి ప్రభుత్వం
- గుండ్లకమ్మ నిర్వాసితులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు
- సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేసిన వైకాపా
- ఏడు నెలల్లో ప్రజా సంక్షేమం కోసం కూటమి ఎన్నో కార్యక్రమాలు
- కూటమిపై కావాలనే విషం చిమ్ముతున్న వైసీపీ నాయకులు
- మీనోత్సవంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ఎమ్మెల్యే బిఎన్, కలెక్టర్ అన్సారియా

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ రిజర్వాయర్ దగ్గర ఏపి ప్రభుత్వం మీనోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురు మంత్రులు చేపపిల్లలను వదిలిపెట్టారు. మొత్తంగా గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో 20 లక్షలకు పైగా చేపపిల్లలను విడిచిపెట్టారు. ఈ క్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుపై ఆధారపడి చాలా మంది ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును సర్వనాశనం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లు విరగగొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.10 కోట్లు ఖర్చుతో గేట్లను అమర్చుతోందని పేర్కొన్నారు. అతి త్వరలోనే గుండ్లకమ్మ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు

మిగతా 3లో






www.kimshospitals.com
KIMS HOSPITALS™ ONGOLE
KIMS HOSPITALS
ONGOLE
Welcomes

డా॥ టి. కిరణ్ కుమార్ రెడ్డి
MBBS, MS, (Orthopedics), FIJR
Consultant - Orthopaedics
Joint Replacement Surgeon &
Sport Injuries Specialist

ఎముకలు, కీళ్ళు మరియు ట్రామా వైద్య విభాగం
ఇప్పుడు మన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు నందు
సోమవారం నుండి శనివారం – ఉ॥ 9.00 నుండి సా॥ 6.00 గం॥ల వరకు
అందించు సేవలు :
• కీళ్ళ మార్పిడి మరియు తొంటి మార్పిడి ఆపరేషన్లు
• మెనిస్కల్ రిపేర్లు / MCL రిపేర్లు
• కోత లేకుండా ఆర్థోస్కోపిక్ లో ACL రీకన్స్ట్రక్షన్ చేయబడును
• ILLIZAROV ఆపరేషన్లు
• వంకర కాళ్లు (CTEV) సరిచేయుట
• భుజం మార్పిడి ఆపరేషన్లు
• ఎక్సిడెంట్ & ట్రామా కేసులు
• కీళ్ళ వాతం, సయాటిక, కీళ్ళ నొప్పులు
• వృద్ధాప్య సమస్యలు, కండరాల నొప్పులు
• పోలియో మరియు చిన్న పిల్లలలో కాళ్ళు వంకర ఆపరేషన్లు.
యాక్సిడెంట్ / ఎమర్జెన్సీ కేసులు 24గం॥ చూడబడును.
NH-5, మార్కెట్ యార్డ్ వెనుక, ఒంగోలు.
ఫోన్: 08592-667788, 888 666 7917

## రాంబాబు సన్మానించిన పద్మశాలీ సంఘం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అఖిల్ భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం కు జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమతులైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబును చెరుకుపల్లి పద్మశాలి సంఘం పెద్దలు శ్రీ పద్మావతి భావన ఋషి దేవస్థానం వద్ద శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో చెన్నకేశవ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు, సాయి రాజేంద్ర సొసైటీ అధ్యక్షులు దివి శ్రీనివాసరావు, ఓరుగంటూ భావన ఋషి, పెనుమర్తి రత్తయ్య, విన్న కుంటి రామారావు, దివి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పద్మశాలి మూలపురుషుడు శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు చెరుకుపల్లి శ్రీ పద్మావతి భావన ఋషి దేవస్థానంలో శనివారం పద్మశాలి సంఘం పెద్ద శ్రేష్టి దివి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన జయంతి సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, పెనుమర్తి రత్తయ్య, ఓరుగంటూ భావన ఋషి, వి రామారావు, అందే సాంబశివరావు, పట్టుం వెంకటకృష్ణారావు, గుర్రం దేవల రావు, ఆవారు రామారావు, దివి వెంకటేశ్వరరావు, మాచర్ల గోపి, దివి రాధాకృష్ణమూర్తి, దామర్ల లక్ష్మీ శ్రీనివాసరావు, వంగర వెంకట కోటేశ్వరరావు, అవ్వరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా టిడిపి



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని కనగాల గ్రామంలో పిట్టు కుమారి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. స్థానిక టిడిపి నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. మట్టి ఖర్చులు నిమిత్తం ఆయన సొత నిధుల నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం టిడిపి నాయకులకు పంపగా టిడిపి నాయకులు కుటుంబ సభ్యులకు అందించి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు అలా రామకృష్ణ యాదవ్, షేక్ రాము, ఆలా చిన్ని ప్రసాద్, పంచుమర్తి వీర రాఘవయ్య, జొన్న ఋషి కుమార్, పరిస వెంకట శివయ్య,లుక్క నాగరాజు, జంపాని రవికుమార్, జొన్న అర్జున్, కేసన గోపి, పరిస నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్సై చంద్రావతి



బాపట్ల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహన దారుల కు హెల్మెట్ వాడకం తప్పనిసరని బాపట్ల పట్టణ ఎస్సై చంద్రవతి అన్నారు.బాపట్ల పట్టణ ంలోని పాత బస్టాండ్ వద్ద శనివారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని ద్విచక్ర వాహనదా రుల కు తెలిపారు. హెల్మెట్ వాడి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడుకోవాలన్నారు.డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మా ట్లాడిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసుల నమోదుకు వెనుకాడేది లేదన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశం బాపట్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొద్దుకూరి ధనరాజ్, కార్యదర్శి రాఘవేంద్రరావు,ట్రెజరర్ సయ్యద్ కరీం, కార్యవర్గ సభ్యులు,సీనియర్ పాత్రికేయులు, నియోజకవర్గ పాత్రికేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంనకు శాశ్వత భవనం నిర్మించుటకు సంపూర్ణంగా సహకరిస్తానని, కార్యాలయానికి అద్దెను తాను పదవిలో ఉన్నంత వరకు చెల్లిస్తానని కంప్యూటర్లను, ఏసీలను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలిపిన వెంటనే ఎమ్మెస్ సాఫ్ట్వేర్ అధినేత ఎమ్మెస్ శేషు యుద్ధ ప్రాతిపదికన



ఒక కంప్యూటర్ బహుమతిగా అందజేశారు ప్రెస్ క్లబ్ కు. బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ముక్కామల సాంబ శివరావు, తెదేపా బీసీ సెల్ నాయకుడు పమిడి భాస్కరరావు, సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులి శరత్‌బాబు సేవలు శ్లాఘనీయం: ఎంపీడీవో

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలో పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారిగా పులి శరత్ బాబు ప్రజలకు అందించిన సేవలు అత్యంత శ్లాఘనీ యమైనవని బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు అన్నారు. శుక్రవారం రాత్రి బాపట్ల మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో శరత్ బాబు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల ఎంపీడీవో బాబురావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పంచాయతీ రాజ్ శాఖలో వివిధ హోదాలలో 35 సంవ త్సరాల పాటు వృత్తి పట్ల అంకిత భావంతో నిజాయితీ నిబద్ధతతో నిజాయితీగా పనిచేసిన శరత్ బాబు ప్రజల,ప్రజా ప్రతినిధుల ఆధారాభిమానాలను విశేషంగా చూరగొన్నారని కొనియాడారు. పంచాయతీ



కార్యదర్శులు, మండల ప్రజా పరి షత్తు సిబ్బంది , అభిమానులు, బంధువులు శరత్ బాబు, పద్మలత దంప తుల ను ఘనంగా సత్కరించడం జరిగింది. పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మోహనరావు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, పరిపాలన అధికారి జె.బి.ఎస్.రజని తదితరులు పాల్గొన్నారు.

# ప్రవల్లిక సపోర్ట్ సేవలు అభినందనీయం

రేపల్లే, మేజర్‌న్యూస్: మూడు సంవత్సరములుగా ప్రవల్లిక సపోర్ట్ పేరిట కంచర్ల ప్రవల్లిక చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని రేపల్లె పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కొనియాడారు. శనివారం రేపల్లె మండలం ఉప్పూడి గ్రామం దాసరి పాలెం లో న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షతన నిర్వహించిన సంస్థ మూడవ వార్షికోత్సవ వేడుకలలో ఎస్.ఐ మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కుగా ఉన్నటువంటి కూడు గుడ్డ గూడును పేద ప్రజలకు కల్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవసరతలు ఉన్నటువంటి వ్యక్తులు చాలామంది నిరాశ్రయులుగా మిగిలిపోతున్నారని, అటువంటి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలు వారిధి గా పనిచేస్తున్నాయని కొనియాడారు. ప్రవల్లిక సపోర్ట్ వితంతు మహిళలకు వృద్ధులకు నెలసరి సరుకులు అందించడం పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును అనారోగ్యంతో బాధప



డుతున్న వ్యక్తులకు మందులు ఇప్పించడం ప్రశంసనీయమన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం మహిళలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా జోజిబాబు బేతపూడి మాజీ సర్పంచ్ వీరయ్య స్థానిక సంఘ కాపరి రత్న ప్రభాకర్ పాస్టర్లు మణి భూషణం వినోద్ రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కర్రా బాబురావు నెరుసు వెంకటరావునాయుడు మెడికల్ డిపార్ట్మెంట్ వెంకటేశ్వరరావు కర్ర రవికుమార్ గ్రామ పెద్దలు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం

రేపల్లె, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్ లో రాష్టానికి విభజనచట్టంలో అభివృద్ధికి తగ్గిన నిధులులేవు మరో సారి రాష్టానికి అన్యాయం దేశంలో పేదరికం, నిరుద్యోగం రూపుమాపటానికి కాకుండ ప్రైవేటీకరణకు బాటలు వేసే బడ్జెట్ అని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ విమర్శించారు శనివారం కేంద్ర బడ్జెట్ విడుదలపై స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మణిలాల్ మాట్లాడుతూ రాష్టానికి సంబంధించిన విశాఖ స్టీల్ కి సొంతగనులు ఇచ్చి సేయాల్ విలీనం చేయడానికి ప్రతిపాదించలేదు ప్రైవేటీకరిచటం లేదు అని ప్రకటన లేదు,దేశంలో నిరుద్యోగం పెద్ద సంఖ్యలో పెరుగుతుంటే నివారణ కోసం బడ్జెట్ లేదు,ఒకపక్క జిఎస్టి



పేరుతో ఆహార పదార్థాలు మీద కూడా పన్నులు వసూలు చేస్తూ 36రకాల మందులపై పన్నులు తగ్గించామని చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు.ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించాల్సినా బాధ్యత నుండి తప్పుకోవ టానికి కుట్ర అని,ధన్ ధ్యాన యెజన పేరుతో రైతులకు లబ్ధి చేకూరుస్తాం అని గొప్పగా చెప్పుకున్నప్పటికీ మద్దతు ధర కల్పించడానికి వ్యవసాయంగానే ఆదుకోవటానికి బడ్జెట్ లేదు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బడ్జెట్లో ఏమీ లేవు విభజన చట్టంలో నిర్దేశించిన విధంగా నిధులు లేవు కేంద్ర కూటమి లో ఉన్నపటికీ ఆంధ్రరాష్ట్రానికి నిధులు శూన్యం అని ఎద్దేవా చేశారు.

# బాధితులమైన మాకు న్యాయం చేయండి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని బౌద్ధ స్తూపం సమీపంలో పడమట శ్రేణిలో సుమారు 25 మంది ఇంటి స్థలాలు కొనుగోలు చేశారు.ఈ స్థలాలకు సంబంధించి ప్రధాన రహదారికి చేరుకోవడానికి దారి మార్గం లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావుకు గతంలో వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు గత మంగళవారం మండల సర్వేయర్ స్థలాలను పరిశీలించడం జరిగింద న్నారు.ఈ నేపథ్యంలో శనివారం భట్టిప్రోలు గ్రామ కార్యదర్శి కోట శ్రీనివాసరావును కలిసి ఈ మేరకు ఆక్రమణంలో ఉన్న గేటు,టాయిలెట్ రూములను తొలగించాలని వారు వినతి పత్రం అందించారు. లబ్ధిదారులమైన మా పట్ల దయ చూపి రహదారి మార్గం ఏర్పాటు చేస్తే మురుగునీరు పోయేందుకు మంచినీటి అవసరాల కొరకు వీధి దీపాల ఏర్పాటుకు కృషి



చేస్తామని వారు ఈ వినతి పత్రములో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల సుబ్బారావు,జంపని రాజేశ్వరి,కుంచే శంకరరావు,సిహెచ్ అరుణకుమార్,ఆరేపల్లి కుమార్ రాజా,ఏ నాగేంద్ర,యే మినేని జయలక్ష్మి,కోట ప్రసాద్, పట్టెం శ్రీనివాసరావు,చక్కా ఉదయ శంకర్ లతో పాటు 25 మంది రబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో ఈసీజీ పరీక్షలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లురు మండలం కొల్లూరు పి.హెచ్.సి పరిధిలోని నిర్వహిస్తున్న 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మా తెలిపారు శనివారం క్రాపలో104 వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ,షుగర్,గర్భిణీ స్త్రీలకు హెచ్ బి,ఆర్ బి ఎస్,ఈసీజీ, పలు పరీక్షలు నిర్వహించారు. ఇతర వ్యాధులకు సంబంధించి 81మందికి పరీక్షలు నిర్వహించారు.

## ఎం ఆర్ పి ఎస్ పోస్టర్ ఆవిష్కరణ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ అమలుకై ఛలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించిన కొల్లూరు మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొరికపూడి ఏబేలు. సుప్రీంకోర్టు తీర్పు పై ఎస్సీ వర్గీకరణ ఆమలుకై ఈ నెల 7 తేదీన హైదరాబాద్ లో లక్షల డప్పులు వేల గొంతులు అను మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## మార్చి 8న జాతీయ లోక్ అదాలత్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ మార్చి 8వ తేదీన జరుగుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టుల పరిధిలోని న్యాయవాదులకు, బ్యాంకు అధికారులకు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ అధికారులకు శనివారం న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా జడ్జి తెలియజేశారు. సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, టెలిఫోన్, బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ చేసుకోవాలని, తద్వారా సమయము, ధనమును ఆదా చేసుకోవచ్చని హితవు పలికారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి.రాజశేఖర్ రెడ్డి న్యాయవాదులు జి. ఆనంద్ కుమార్, యు.బాలకృష్ణ, ఎస్కే.ఫాజిల్, డి.సిద్దయ్య, కె.పోలయ్య, జె.రంగమోహన్, వి.వి.ఎన్ సుధీర్ కుమార్, బి.రాజ్ కుమార్ నాయక్ , కె.విక్రమాదిత్య రెడ్డి, ఎస్.జంషీద్ బేగం గిద్దలూరు యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి.వి.ఎస్.ఎన్.మూర్తి, గిద్దలూరు స్టేట్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస రెడ్డి, గిద్దలూరు కెనరా బ్యాంక్ మేనేజర్ బి.నాగేంద్ర నాయక్, గిద్దలూరు బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ పి.రాజేష్ పాల్గొన్నారు.

# కేంద్రబడ్జెట్‌పై భిన్నస్వరాలు

మొదటి పేజీ తరువాయి ఆరోగ్యానికి రూ.78 వేల కోట్లు, పట్టణాభి వృద్ధికి రూ. 96,777 వేల కోట్లు, విద్యుత్ రంగానికి రూ. 81,174 వేల కోట్లు, వాణిజ్యం, పరిశ్రమలకు రూ.65,553 వేల కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ.60,052 వేల కోట్లు, వైజ్ఞాన విభాగాలకు రూ.55 వేల కోట్లు, ఐ.టి, టెలికమ్యూనికేషన్‌కు రూ. 95,298 వేల కోట్లు, మారిటైంకు రూ. 25 వేల కోట్లుతో పాటు తదితర అన్ని శాఖలకు రంగాలకు కూడా సముచితంగా కేటాయింపులు చేశారు.

వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయం ప్రోత్సహానికి పి.యం. ధన ధాన్య కృషి యోజన కొత్త పథకం, కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంపు, రైతులకు వడ్డీ రాయితీ పెంపు, అసోంలో 12.7 లక్షల టన్నుల యూరియా ప్లాంట్, బీహార్‌లో నేషనల్ ఫుడ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్‌తో పాటు, కొత్త పరిశ్రమలు ఏర్పాటు దారులకు రుణ పరిమితి పెంపు, వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, దేశంలో 120 విమానాశ్రయాల ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల, సముద్ర ఉత్పత్తుల, పలు ఔషదాలపై పన్ను తొలగింపు, తగ్గింపు, 75 వేల మెడికల్ సీట్లు పెంపుదల, 120 విమానాశ్రయాల ఏర్పాటు, రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్ల రుణాలు. విభజనతో గత ప్రభుత్వ అస్తవ్యస్త చర్యలతో ఆర్థికలోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా అన్ని విషయాలో తప్పక న్యాయం చేస్తారని ఆశిస్తూ భారత ప్రధాని, మోదీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

**వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. గ్రామీణ అభివృద్ధికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేలకోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. వైసీపీ పాలనలో రాష్ట్రానికి అప్పు పరపతిని (ఎఫ్.ఆర్.బీ.ఎం) జీరోకి చేర్చారు. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన ఏపీని అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆనందదాయకం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించారు. దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌ను మనస్ఫూర్తిగా అభినంది స్తున్నాం. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ : జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్**

అన్నీ వర్గాల అభివృద్దే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. సామాన్యుడి అభివృద్ది, రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం శుభపరిణామం అన్నారు. ఏపి అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఎన్నడూ లేని విధంగా కేంద్ర బడ్జెట్ అన్నీ వర్గాలు మెచ్చే బడ్జెట్‌గా ఉందని షేక్ రియాజ్ అభిప్రాయపడ్డారు.

**కేంద్ర బడ్జెట్ అద్భుతం: బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు**

కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ శనివారం లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అద్భుతమని ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు అన్నారు. అన్నీ వర్గాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపకల్పన చేయడం ఆనందనీయం అన్నారు. మోడి నేతృత్వంలో దేశం ప్రగతి వైపు పరుగులు తీస్తుందన్నారు. పేదల అభివృద్ధి, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని శెగ్గెం అభిప్రాయపడ్డారు.

**అంకెల గారడిగా కేంద్ర బడ్జెట్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా**

ఏపికి మరోసారి ఆంధ్ర కోడలు నిర్మలమ్మ మొండి చేయి చూపించారని కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా విమర్శించారు. ఢిల్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ట్యాక్స్ పేయర్లకు ఊరట. నెల 5 తేదీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలుంటే, 1 తేదీ హడావుడిగా బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇది ఢిల్లీ, బీహార్ ముందస్తు ఎన్నికల బడ్జెట్. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుండి 41.15 మీటర్లకు కుదించడం సమంజసం కాదు. ఈ చర్యతో బహుళార్థ సాధక ప్రాజెక్టు కాస్త. చిన్నపాటి నీటి నిలువల రిజర్వాయర్ లాగా మారే అవకాశం ఉంది. ఇది మరో ఎత్తిపోతల పథకం అవుతుంది.కేవలం 5000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందని సైదా ప్రశ్నించారు.

**జిల్లాను నిర్లక్ష్యం చేసిన బడ్జెట్: సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కే మాబు**

ప్రకాశం జిల్లా కు కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు విమర్శించారు. శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో జిల్లాకు నిధులు కేటాయించకుండా తీవ్రంగా అన్యాయం చేశారని విమర్శించారు వెనుకబడిన జిల్లాగా ప్రకాశం జిల్లాను గుర్తించిన కూడా నిధులు కేటాయింపు లేవన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎనుకబడిన జిల్లాగా గుర్తించాలని పోరాటాలు చేస్తే ఈ మధ్యకాలంలో గుర్తించారు కానీ నిధులు కేటాయించలేదని విమర్శించారు. జిల్లాలో అన్ని రంగాలు అభివృద్ధి కావాలంటే తక్షణం జిల్లాకు పదివేల కోట్లు కేటాయించాలన్నారు.

**వెనుకబడిన జిల్లాల జాబితాలో లేని ప్రకాశం: సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**

గతంలో వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేరుస్తున్నట్లు ఇచ్చిన హామీని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మరిచారు. అంతేకాకుండా బడ్జెట్లో వెనుకబడిన జిల్లాలకు కేటాయించాల్సిన నిధులను ఇవ్వటం ఆంధ్ర కోడలు మరిచారు. అలాగే పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడంతో పాటు నిధులు కేటాయింపు కూడా తుతు మంత్రంగా కేటాయించారు. అంతేకాకుండా ఇది కేవలం ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విడుదల చేసిన బడ్జెట్లు కనిపిస్తుంది. ఒక మాటలో చెప్పాలంటే ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు కనిపించని కేంద్ర బడ్జెట్ ఇది.బడ్జెట్‌లో ఏపికి కేటాయించిన నిధులు ఇప్పటికే ఇచ్చినవే కొత్తగా ఇచ్చినవి ఏమిలేవు.

**రైతాంగాన్ని మోసం చేసే బడ్జెట్: సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత చిట్టిపాటి వెంకటేశ్వర్లు**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలమైనదని, పేద వర్గాలకు ఎటువంటి న్యాయం చేకూరదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్రమంత్రి ప్రవేశపెట్టిన 50.66 లక్షల కోట్ల బడ్జెట్లో రైతాంగానికి ఎటువంటి హామీ దక్కలేదు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ, ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు. మొత్తం బడ్జెట్లో నిరుద్యోగం గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు అన్నారు. రాష్ట్రానికి 22మంది ఎంపీలు ఉండి, కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఈ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి చిప్పే చేతిలో మిగిలిందన్నారు.

## పేస్‌లో ఘనంగా ప్రారంభమైన జేఎన్టీయూకే బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీ రింగ్ కళాశాలలో ఈ నెల 1వ తేదీ జేఎన్టీయూకే అంతర కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ ప్రారంభ వేడుకలు క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌తో మొదలు చేశారు. గౌరవ వందనానికి జేఎన్టీయూకే సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ జి.శ్యామ్ కుమార్ ఈ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ పోటీలకు పురుషుల జట్లు 20 మహిళల జట్లు 12 పాల్గొన్నాయని కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ క్రీడా కారులకు విద్యతో పాటు ఆటలు కూడా చాలా ముఖ్య మని, అలాగే క్రీడలు వల్ల ఉద్యోగ అవకాశాలు తొంద రగా పొందవచ్చు అని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొన్న 350 మంది క్రీడాకారులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి తెలియజేశారు. మొదటిరోజు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు ప్రకాశం ఇంజనీ రింగ్ కళాశాల జట్టుపై గెలుపొందింది. మహిళలు పరంగా కేఈఆర్ అండ్ కేఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు చలపతి ఇంజనీరింగ్ కళాశాలజట్టుపై గెలుపొందింది.

## సుబ్బారావుకి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘన నివాళి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆత్మకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దామచర్ల సుబ్బారావు శనివారం మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆత్మకూరు గ్రామం వెళ్లి దామచర్ల సుబ్బారావు పార్థివదేహానికి పులమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, రాచగర్ల శివకుమార్, నాళం బుజ్జి, బండి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవుని మేధోశక్తి పెంపొందేందుకే కోలాటం

దర్శి, మేజర్‌న్యూస్: మానవుని మేధాశక్తి పెంపొందించేందుకే కోలాట శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయని బికేయంయు రాష్ట్ర నాయకులు జూపల్లి కోటేశ్వరరావు అన్నారు. శనివారం దర్శిపట్నంలోని వెలమవారి వీధిలో మహిళల కోలాటశిక్షణ శిబిరంలో ఆయన ప్రసంగించారు, కోటేశ్వరరావు మాట్లాడుతూ కుల, మత భేదాలకుతీతంగా అందరూ ఐక్యతంగా, కలిసికట్టుగా ఈ కోలాట శిక్షణలో పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం కోటేశ్వరరావు సొంత ఖర్చులతో మహిళలకు కోలాట కర్రలను పంపిణీ చేయగా, జూపల్లి గురుప నాయుడు కృషి నిన్ను సరఫరా చేశారు. కోలాటం పంతులు సురేష్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిబిరం జరుగుతుంది. ఈనెల 26వ తేదీ వరకు ఈ కోలాట శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అట్లూరి రామారావు, జూపల్లి గురప్ప నాయుడు,జె.రవీంద్ర ఆల్ఫ్రెడ్, మహిళలు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మీనోత్సవం






మొదటి పేజీ తరువాయి

పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. తుంగభద్ర వరదల సమయంలో చంద్రబాబు నాయుడు చేపట్టిన చర్యలు చరిత్రలో మిగిలిపోతాయని కొనియాడారు. అటు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర విషయంలో చేతులెత్తేసినా కానీ మన మంత్రులు రామానాయుడు, పయ్యావుల కేశవ్ యుద్ధప్రాతిపదికన నిపుణుడు కన్నయ్యతో కలిసి వెళ్లి గేట్లు బిగించి కర్నూలు రైతాంగాన్ని కాపాడారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పులిచింతల గేట్లు కొట్టుకుపోతే అన్న మయ్య ప్రాజెక్టే ఏకంగా కొట్టుకుపోయిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాలికొదిలేసిందన్నారు. 7 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రజా సంక్షేమం కోసం తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 7 నెలల్లోనే మా ప్రభుత్వం సీసీ రోడ్లు, గుంతలు పూడ్చడం, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కానీ వైసీపీ నాయకులు కావాలని కూటమి ప్రభుత్వంపై విషం చల్లుతున్నారని ఆరోపించారు. తమ పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు జవాబుదారీతనంతో అభివృద్ధిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మరో మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల గేట్ల మరమ్మత్తులకు, గ్రీసుకు డబ్బులివ్వలేదని మంత్రి స్వామి ఆరోపించారు. దీంతో గేట్లు కొట్టుకుపోయి, అపార నష్టం జరిగిందన్నారు. మా నాయకుడు ప్రతిపక్షంలో ఉండి గేట్ల వద్దకు వెళ్తుంటే హడావుడి చేసి గేట్లు వద్దకు రానీయలేదన్నారు. దీంతో మళ్లీ ఇంకో గేటు కొట్టుకుపోయిందని, దీంతో తీవ్రనష్టం వాటిల్లిందని చెప్పారు. గేట్లు కొట్టుకుపోవడం కారణంగా లక్షలాది మత్స్య సంపద కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు వృథాగా వెళ్లిపోవడంతో రైతుల పొలాలు ఎండిపోయి రైతులు రోదన అంతాఇంతా కాదని వాపోయారు. మత్స్యకారుల్లో ఎక్కువ భాగం గిరిజనులే ఉన్నారని, తీవ్రంగా నష్టపోయామని గగ్గోలు పెడితే వారిని కూడా చులకనగా చూశారన్నారు. అటకెక్కించిన పోలవరం పనులు మొదలుపెట్టామని, ఎన్డీయే ప్రభుత్వంలో కొట్టుకుపోయిన గేట్లకు మరమ్మతులు చేయడం జరిగిందని వెల్లడించారు. అందుకు నిధులు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ నేను, జిల్లా అధికారులందరూ కూడా ఈ ప్రాంత ప్రజలకు ప్రాజెక్టు ద్వారా మళ్లీ నీరు వదిలామని చెప్పారు. 20.65 లక్షల చేప పిల్లల్ని రిజర్వాయర్‌లో వదిలామని తెలిపారు. రెండు నెలల క్రితమే ఈ ప్రణాళిక రచించినప్పటికీ లేటయ్యిందని, నాన్ వెజ్ తినేవారికి ఇక్కడి ఫిష్ మంచి ఆహారంగా చెప్పారు. ప్రజలు ఈ ప్రభుత్వపు చిత్తశుద్ధిని గమనించాలని, 7 నెలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. వ్యవసాయానికి నీరు వదిలి ఆదుకుంటున్నామని, భవిష్యత్తులో ఈ రిజర్వాయర్ సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి వాసులకు ప్రధాన వనరులుగా మారుతుందని తెలియజేశారు. వైసీపీ హయాంలో అన్నమయ్య గేట్లు కొట్టుకపోయి ప్రాణనష్టం జరిగింది. తుంగభద్ర గేట్ల సమస్యపై మన ప్రభుత్వం కేబినెట్ లో గ్రూప్ డిస్కషన్ నడిచింది. మంత్రులను పంపడం జరిగింది. గేట్ల నిపుణులు కన్నయ్యను తీసుకొచ్చి నీళ్లు వృథా కాకుండా కాపాడాము. వైసీపీ ప్రభుత్వం కన్నయ్యను కన్నాలేసే అయ్య అంది. మేం కన్నయ్యను అడ్వయిజరీ కమిటీలో పెట్టుకున్నాం. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాపాడుతుంది. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి" అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే

## రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి స్వామి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న ఓబినేని పల్లె గ్రామంలో శనివారం రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ఇంటింటికి తిరిగి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాల వీరాంజనేయ స్వామికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌తోపాటు, మండల టిడిపి నాయకులు శాలువా పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబు దే అని రాష్ట్ర సాంఘిక శాఖ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి బేస్తవారిపేట మండలం, చిన్నఓబీనేనిపల్లె గ్రామంలోని లబ్దిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఉన్న 3 వేల పెన్షన్, రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.15 వేలు చేశామని ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ జిల్లా నాయకులు నారాయణ, జిల్లా డిఆర్‌డిఏ పిడి తేళ్ళ రవికుమార్, స్థానిక సర్పంచ్ బోయిళ్ళ శ్రీనిశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, పూనూరు భూపాల్ రెడ్డి, దూదేకుల ఆదాం దూదేకుల సైదులు ముప్పూరి రాము, బుద్దుల ప్రేమానందం, మట్ట రమేష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అంబేద్కర్ భవన్‌కు మంత్రి స్వామికి వినతి



కొమరోలు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం స్థాయిలో గిద్దలూరు కేంద్రంగా అంబేద్కర్ భవన్ కొరకు నియోజకవర్గ దళిత, ఎస్సి, ఎన్జీవో నాయకులు శనివారం నియోజకవర్గ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎస్సీల కోసం ఏర్పాటు చేసిన లీడ్ క్యాప్ ప్రాంగణాన్ని, భవనాలు అభివృద్ధి కొరకై ప్రభుత్వం ద్వారా ఆరు కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, అందుకోసం ఆహార్నిశలు కృషిచేసి నియోజకవర్గ అభివృద్ధికై అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి, మంత్రి వీరాంజనేయ స్వామికి, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది. అనంతరం నియోజకవర్గ కేంద్రంగా అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సి, క్రైస్తవ ఎన్జీవో నాయకులు కత్తి అనౌజీ రావు, గుర్రం డానియల్, బాబురావు, కొడవటికంటి బాబ్జి, ప్రేమ్ కుమార్, జయ కుమార్, ఏలియా, ప్రభాకర్, ఆయా గ్రామాల నుంచి వచ్చిన దళితులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీలో గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దోసకాయలపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా శనివారం దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి తానే స్వయంగా పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశారు.ఉదయం 10గం.లకు సచివాలయ సిబ్బందితో కలిసి 90శాతం పింఛన్లను పంపిణీ చేశామన్నారు. వృద్దాప్య, వితంతు పింఛన్ దారులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు లలిత్ సాగర్ దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు వి.సుబ్బయ్య, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు నల్లపాటి సత్యం, గంటా రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి వెంకట్రావు, బీసీ సెల్ నాయకులు పిన్నికి రమేష్ బాబు, నీటి సంఘం అధ్యక్షులు శివనాగిరెడ్డి, సీనియర్ నాయకులు కైపు రామ కోటి రెడ్డి, సమర, బడే, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, యువ నాయకులు జాస్తి గిరికృష్ణ, యాతం శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజా గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు.శనివారం సాయంత్రం తెనాలి నన్నపనేని వెంకట్రావు కళ్యాణ మండపంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షుతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా మన నాయకులు ఆ లపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయుచున్నారని తెలిపారు.దాదాపు రెండు జిల్లాల పరిధిలో పట్టభద్రులు మూడు లక్షల వరకు ఓటర్లుగా ఉన్నారని వారిని కలవాల్సిన బాధ్యత మన నాయకుని పై ఉన్నందున మన వద్దకు రాలేదని ఆలోచన చేయవద్దని, కార్యకర్తలు, నాయకులు పార్టీ అభ్యర్థి గెలుపే,తమ గెలుపుగా భావించి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తఫా అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించగల సత్తా మన ప్రియతమ నాయకులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని ఆదిశగా రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలుత భట్టిప్రో లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వాకా ఆనం ద శేషబాబు ముఖ్య అతిధులను వేదిక పైకి ఆహ్వాని ంచారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు, మైనేని మురళీకృష్ణ, ఎల్లారెడ్డి,యలవర్తి బ్రహ్మానందం, పార్టీ నాయకులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,గొట్టిపాటి భాను గంగాధర్,షేక్ అనీఫ్,బిజెపి నాయకులు మంద జనార్దన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై వైసిపి నేతలు విమర్శలు సిగ్గుచేటు

## శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన పెన్షన్ల పంపిణీ కార్యక్ర మంలో మార్కాపురం పట్టణంలోని 10వ వార్డులో పాల్గొన్నారు. ఇంటింటికి వెడలి పెన్షన్ దారులకు వారి ఇంటి వద్దనే ఉదయాన్నే పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టిన గత వైసిపి ప్రభుత్వం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంపై బురద చల్లటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత వైసిపి ప్రభుత్వం అన్ని విధాల సర్వనాశనం చేసిందని అయినా దేనికి వెరవకుండా తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కి స్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ బాబు ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయానికే సంక్షేమ పెన్షన్లను పెన్షన్ దారుల ఇంటి వద్దనే ఇప్పిస్తున్నారని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఒకటో తేదీ తమ జీతాలు ఎకౌంట్లో పడుతున్నాయని ఇది ప్రజలు గమనించాలి అన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా కూడా రాష్ట్రం ప్రభుత్వం అభివృద్ధి పనులను పరుగులెత్తిస్తున్నారని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయిన ఏడు నెలలకే వైసీపీ నాయకులు ఓర్వలేక తెలుగుదేశం ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని, వైసీపీ నాయకులు ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆందోళనలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని గత వైసిపి ప్రభుత్వం లోనే రీయంబర్స్మెంట్ ను విద్యార్థులకు అందకుండా వారి ఉసురు పోసుకున్నారని కానీ ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలు చేయటం ఏమిటని అన్నారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి రూ.20వేలు విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి హనుమంతునిపాడు మండలంలోని దొడ్డిచింతల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సానికొమ్ము రోశిరెడ్డి రూ.20 వేలు విరాళాన్ని ఫోన్ పే ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి శనివారం అందజేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి విరాళం అందజేసిన దాత రోశిరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల టీడీపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఎరిక్షన్‌బాబు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని శివాపురం గ్రామంలో శనివారం పంపిణీ చేసినటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కుమారస్వామిని కలిసిన తెన్నేటి



బాపట్ల మేజర్ న్యూస్: కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి కుమారస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ నిమిత్తం రూ.11,440 కోట్లు కేటాయించి నందు కు కృతజ్ఞతలు తెలియజేసిన లోకసభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్.

# నూతన పోలీస్ బాస్‌ను కలిసిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ను జనవరి 31న శుక్రవారం మంగళగిరి లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్లు



దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా ప్రజాదరణ కొల్పోయిందని ఉనికిని కాపాడుకోనేందుకు విమర్శలు చేస్తున్నారని, ప్రజలు పట్టించుకొనే పరిస్థితులలో లేరని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలం లంకోజనా పల్లిలో శనివారం ఎన్.టి.ఆర్ భరోసా సామజిక పెన్షన్‌లు పంపిణి కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మిమాట్లాడుతూ ప్రజల అభివృద్దే లక్ష్యంగా కూటమి ఎనిమిది నెలల పాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకురావటం జరిగిందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. 8 నెలల కూటమి పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి 2047 విజనరీగా తీర్చిదిద్దుతున్న మన ప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచ దేశాల్లో ఆంధ్ర రాష్ట్ర ఖ్యాతి గడించేందుకు నిరంతరం పడుతున్న తపన చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,నియోజకవర్గం లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, లంకోజనపల్లి గ్రామ టిడిపి నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు

### దారావారితోటలో పింఛన్ల పంపిణీలో కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. దారావారి తోటలో దివ్యాంగులకు, కదలలేని స్థితిలో ఉన్న వారికి ఆమె నగదును అందించారు. అర్హులందరికి పెన్షన్లు అందించేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరు వెంట ఆర్డీవో కె. లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్ : బలహీన వర్గాలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ముప్పవరం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటిరవి కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయుడు నాయ



కత్వంలోని ప్రభు త్వం పింఛన్లను కచ్చితంగా ఒకటో తారీఖునే పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. దేశంలోని మరే ఏ ప్రభుత్వం చేయని విధంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇచ్చి వారి జీవితాల్లో ప్రభుత్వం భరోసా నిపుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి రమేష్, కుక్క పల్లి ఏడు కొండలు, చింతల సహదేవుడు, కరి వెంకట సుబ్బారావు, యర్రం శ్రీనివాసరెడ్డి, బొరెడ్డి ఓబులరెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వై శ్రీనివాసరావు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, జేకేసి, సుబ్బారావు, చౌదరి బాబు, త్రివేణి బాబు, పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వేటపాలెం అక్సా మసీదు సెంటర్ వద్ద ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పాల్గొన్నారు. స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సకాలంలో పేదవారికి పెన్షన్ పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఫంక్షన్ తీసుకునే సమయంలో లబ్ధిదారుల కళ్ళలో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వంగా ఈ కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పర్సెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మంత్రికి వినతి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో పర్యటించిన డోల బాల వీరాంజనేయ స్వామి, గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి శనివారం దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పోలూరి వెంకటస్వామి పెన్షన్ల పంపిణీకి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని, ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. దివ్యాంగులకు ప్రభుత్వం, ప్రైవేటు రంగంలో 4శాతం, పర్సెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అవి తూతూ మంత్రంగానే సాగుతుందని ఖచ్చితంగా స్కూల్స్,



హాస్పిటల్స్, కంపెనీల్లో, కాలేజీల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో 4శాతం ఉద్యోగాలు వచ్చేలాగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి ఒక జీవోను పాస్ చేయించి ఎందరో చదువుకున్న నిరుద్యోగ దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,పెన్షన్ మీద ఆధారపడి ఉండకుండా గిద్దలూరి ప్రాంతంలో దివ్యాంగులకు జాబ్ మేళా నిర్వహించాలని, స్కూల్స్, హాస్పిటల్స్, అంగన్‌వాడి సెంటర్లలో, వాడే చిక్కిలను, రాగి పిండి తయారు చేసే యూనిట్లను ఈప్రాంతంలోని దివ్యాంగుల ద్వారా తయారు చేయించి వాటిని సరఫరా చేయాలని మంత్రి దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా మంత్రి స్పందించి త్వరలోనే ఈకార్యక్రమాలు ఈ ప్రాంతంలో చేస్తామని హామీ ఇచ్చారు.

## 4న రథసప్తమి వేడుకలకు వ్యాఖ్యాతగా పొన్నూరు శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది నిర్వహించే రథసప్తమి వేడుకలకు వ్యాఖ్యాతగా తనకు ఆహ్వానం అందినట్లు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. 4వ తేది మంగళవారం తిరుపతిలోని గోవిందరాజ స్వామికి జరిగే ఏడు వాహన సేవలలో మూడు వాహనసేవలకు వ్యాఖ్యాతగా అవకాశం లభించిందని అన్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు వరుసగా జరిగే పెద్దశేషవాహనం, ముత్యాలపందిరి వాహనం, సర్వభూపాల వాహన సేవలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కూడా తిరుమలలో రెండు వాహన సేవలకు, తిరుపతిలో ఒక వాహన సేవకు వాఖ్యానం చెప్పే అవకాశం కల్పించిన టిటిడి వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులుకు ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల పలువురు కవులు, రచయితలు, ఆధ్యాత్మిక సేవా సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: వృద్ధు లకు, వికలాంగులకు, అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మునిసిపాలిటి పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కింద లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. కాశిరెడ్డి కాలనీ వాసులు వారి సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఓ వృద్ధురాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. సచి వాలయ సిబ్బంది తీరు మార్చు కోవాలని, విధులకు సమయానికి హాజరుకావాలని ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యలు పరి ష్కారం దిశగా పని చేసేలా చూడా లని కమీషనర్ డేనియల్ జోసెఫ్ ను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, అధికారులు, నాయ కులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై డిఈఓ ఆగ్రహం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో హైస్కూల్లో తగు రీతిలో లేని విద్యార్థుల విద్యాభివృద్ధి, సక్రమంగా లేని మధ్యాహ్న భోజనం, పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్, హెచ్ఎం ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతనూతలపాడు మండలం కొనగానివారి పాలెం హైస్కూల్‌ను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నిర్వహణ తీరును, విద్యార్థుల అభ్యసన స్థాయిలను డిఇఓ పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఆశించని స్థాయిలో లేవని, 45 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో పాల్గొనగా ఏడుగురు విద్యార్థులకు తగు మేరకు భోజనం సరిపోకపోవడం,



భోజనం రుచికరంగా లేక పోవడం, పాఠశాల స్థాయిలో పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉండటంపై డీఈఓ కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, బాధ్యతగా పనిచేయడం లేదని డీఈఓ కిరణ్ కుమార్ వారిపై మండిపడ్డారు. హెచ్ఎం గుణప్రసాద్, ఉపాధ్యా యులపై డీఈఓ కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంజాయిషీ కోరారు. డీఈఓ కిరణ్ కుమార్ వెంట పాల్గొన్న ఎంఈఓ డి. వెంకారెడ్డిని పాఠశాలను విజిట్ చేసి నివేదిక అందజేయ వలసిందిగా డీఈఓ కిరణ్ కుమార్ ఆదేశించారు.

## పగిలిన పైపు - వృథాగా తాగునీరు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్.ఎ.పి వాటర్ పైప్ లైన్ పగిలి త్రాగు నీరు వృధగా పోతుంది. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముండ్లమూరు వేంపాడు మధ్యలో చిలకలేరు వాగు ఒడ్డున గల పొలాల్లో మంచి నీటి పైప్ లైన్ పగిలి త్రాగు నీరు వృధగా పోతుంది. పైప్ లైన్ పగల టంతో వేంపాడు, పోలవరం, శంకరాపురం గ్రామాలకు చెందిన ప్రజలు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖఅధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు



చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బీసీల అభివృద్ధికి టిడిపి పెద్దపీట



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: బిసిల అభివృద్ధికి టిడిపి పెద్ద పీట వేస్తుందని, ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరులో శనివారం బిసి కార్పొరేషన్ అధికారులతో డాక్టర్ లక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ బిసిల అభివృద్ధి, సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. దరఖాస్తు చేసుకుండేందుకు సైట్ ఓపెన్ అయ్యిందని ఈ నెల ఆరో తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బిసి ఋణాలపై అవగాహన కల్పించాలని అధికారులను గొట్టిపాటి లక్ష్మి కోరారు. డాక్టర్ లక్ష్మిని బిసి కార్పొరేషన్ అధికారిణి ప్రభావతి కలసి కార్పొరేషన్ ఋణాలు గురించి వివరించారు.

## బడ్జెట్‌పై అప్పిశెట్టి హర్షం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పోలవరం నిర్మాణ వ్యయ సవరణకు కేంద్రం ఆమోదంపై బిజెపి నేతల అప్పిశెట్టి హర్షం వ్యక్తం చేశారు. రూ.30,436.95 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపిన కేంద్రం 41.15 మీటర్ల ఎత్తులో నీటి నిల్వకు కేంద్రం ఆమోదం పోలవరానికి గత బడ్జెట్‌లో రూ.12,157కోట్లు కేటాయింపు. ఇంకా పెండింగ్‌లోనే రూ.12,157 కోట్ల నిధులు ఎంఎస్ఎంఈ రుణాలు 5 కోట్ల నుండి 10 కోట్లకు పెంపు, స్టార్ట్ అప్‌లకు 10 కోట్ల నుంచి 20 కోట్లకు పెంపు, బొమ్మల తయారికి ప్రత్యేక పథకము, ఎగుమతులకు 40 శాతం వరకు ఎమ్ఎస్ఎంఈలకు భాగస్వామ్యం, వచ్చే 5 సం.లలో ఏంఏస్ఏంఈలకు 1.5 లక్షల కోట్ల, 27 రంగాలలో స్టార్ట్ అప్‌లోకు ప్రత్యేక కార్యాచరణ, ఎన్డీఏ కూటమితో రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు, ప్రధాని మోదికి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

## పోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గొట్టిపాటి శ్రీనివాసరావు నియామకం



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణానికి చెందిన న్యాయవాది గొట్టిపాటి శ్రీనివాసరావును ప్రభుత్వం ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యులేటర్ గా నియమించంది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై , బాలికలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బాధితులకు అండగా నిలిచి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. తనను స్పెషల్ పీపీగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలకు, ఎంపీలకు అభినందనలు తెలియజేశారు.స్పెషల్ పీపీగా నియామకం కాబడిన గొట్టిపాటి శ్రీనివాసరావు ను అద్దంకి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు దశరథ రామయ్య, రామకోటయ్య, శ్రీనివాసరావు, రమణయ్య, శ్రీహర్ష, నాగేశ్వరమ్మ, సత్యవతి, అనూష అభినందించారు.

## తాగునీటి సదుపాయం కల్పించండి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ గానున్న భట్టిప్రోలు గ్రామంలో మంచినీటి కొరతకు ఇబ్బంది లేకుండా పంచాయతీ ఓవర్ హెడ్ ట్యాంకుల నుండి సరఫరా జరిగే పైపులకు పూర్తి మర మ్మత్తులు చేపట్టి తాగునీటికి ఇబ్బంది లేకుండా చేయ మని మాజీ పంచాయితీ సభ్యులు సయ్యద్ అబ్దుల్ కలాం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ వార్డులోని ప్రజలకు తాగునీరు సరఫరా అయ్యే పైపులైను దెబ్బతిని నాలుగు రోజులైనప్పటికీ పంచా యతీ సిబ్బంది పట్టించుకోకపోవడం సోచనీయమని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావుకు తెలిపిన, పంచాయతీ సిబ్బంది చెప్పిన నేటి వరకు మర మ్మత్తులు జరగలేదని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టి పన్నెండవ వార్డు ప్రజ లకు తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని కలాం కోరారు.

## ఓణీల వేడుకలో గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారి పాలెం గ్రామ ఎంపీటీసీ గూడ సరస్వతి ప్రభాకర్ రెడ్డి దంపతుల కుమార్తె సత్య సాత్విక రెడ్డి ఓనీల వేడుకల్లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు పాల్గొని చిన్నారి సాత్విక రెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, రాచకొండ వెంకటరావు, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, పిన్నికి రమేష్, గోపి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్.పరిశుద్ధ రావు, కొరపాటి రామయ్య, జాస్తి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చర్చి గోపుర శంకుస్థాపన ప్రార్థన కూడికల ఉత్సవాలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: స్థానిక పెద్దారవీడు తెలుగు బాప్టిస్ట్ చర్చి గోపుర శంకుస్థాపన ప్రత్యేక ప్రార్థన కూడికల రెండు రోజుల కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కూడికలకు అధ్యక్షత వహించిన స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి బిషప్ రెవరెండ్ గుర్రం శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రార్థన కూడికలలో పాల్గొన్న దైవ సేవకులు మాట్లాడుతూ సర్వ సృష్టికర్త అయిన యేసుక్రీస్తు బోధనలు పాటించి ఆయనను అనుసరించడం ద్వారా సర్వ మానవాళికి పాప విముక్తి కలుగుతుందని తెలిపారు. పాపం వలవ వచ్చు జీతం మరణమని అందు వలన పాపానికి దూరంగా ఉండాలని తెలుపుతూ, దేవుడు మిమ్ములను ప్రేమించిట్లుగానే, మీరు కూడా మీ పొరుగు వారిని ప్రేమించడం ద్వారా నిత్యము ఆనందం పొందుతారని తెలిపారు. ప్రజలందరూ ప్రేమ సహనం ఐక్యతతో జీవించాలని, సర్వ మానవాళి బాగుండాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రతాపన్ చెన్నై, రెవరెండ్ దోరపల్లి జాన్ అగస్టీన్, సీనియర్ పాస్టర్ జెఎంబి చర్చి ఒంగోలు, మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జముళ్ళమూడి దేవానందం, రెవరెండ్ యం.చార్లెస్ విజయవాడ, రెవరెండ్ డాక్టర్ ఎస్.విజయభాస్కర్, ఎస్ఐబి చర్చి మార్కాపురం, పెద్దారవీడు తెలుగు బాప్టిస్ట్ సంఘ పెద్దలు, యవ్వనస్తులు సంఘస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన చీరాల మున్సిపల్ సమావేశం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన అత్యవసర సమావేశం ప్రశాంతంగా ముగిసింది. వైస్ చైర్మన్ జైసన్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొత్తం 15 ప్రవేశపెట్టారు. అందులో ఒకటొ అంశము రెండో అంశము వాయిదా పడగా మిగిలిన 13 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకకాలంలో ఆమోదించారు. అయితే మొదటి అంశాన్ని రద్దు చేయాలని కౌన్సిలర్ మామిడాల రాములు సభ ముందు ప్రస్తావించినప్పటికీ మరికొందరు సభ్యులు వాయిదా వేయాలని పట్టుబట్టారు. దీంతో కౌన్సిలర్ రాములు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇలా ఒకటో అంశం దగ్గర కొద్దిపాటి వాదన జరగగా మిగిలిన అంశాలను ఏకకాలంలో ఆమోదించి కౌన్సిల్ సమావేశం సజావుగా కొనసాగింది. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## దొంగతనం కేసుల్లో ఏడుగురు నిందితులు అరెస్టు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి, బల్లికురవ మండలాల్లో రహదారుల వెంబడి నిర్జీవ ప్రదేశాల్లోని మద్యం దుకాణాల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 433 మద్యం సీసాలు, కారు, గడ్డపార స్వాధీనం చేసుకున్నారు. చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ అందించిన సమాచారం మేరకు గతనెల 28వ తేదీన అద్దంకి మండలం శాంతినగర్, బల్లికురవ మండలం వి.కొప్పెరపాడు వద్ద గల రెండు మద్యం దుకాణాల్లో దొంగతనం జరగడం సంచలనంగా మారింది. పోలీసులు కూడా ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని లోతుగా దర్యాప్తు చేపట్టారు. రెండు రోజుల వ్యవధి లోనే నిందితుల్ని గుర్తించడం, వారి నుంచి మద్యం సీసాలు, ఉపయోగించిన కారు, సెల్ ఫోన్, గడ్డపార స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా వినుకొండ వాసులే. రెండు మద్యం దుకాణాల్లో జరిగిన దొంగతనాల్లో పాల్గొన్న నిందితుల్లో వినుకొండ పట్టణంలోని వివిధ కాలనీలకు చెందినవారని డి.ఎస్.పి తెలిపారు. మండూరి శ్రీరామ్, తూమాటి చరణ్, రామసాయి, పోలా వెంకటరెడ్డి, నక్కా లక్ష్మణరావు, షేక్ చిన్నఫరీద్ బాషా, వేముల నాగరాజులను అరెస్టు చేశారు. మరో కీలక నిందితుడ్ని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. వీరంతా 30 సంవత్సరాల లోపు వారేనని తెలిపారు. రెండు సంఘటనల్లో కలిపి మొత్తం 781 మద్యం సీసాలు, రూ.20 వేల నగదు అపహరణ జరిగగా వీటి విలువ రూ.2,75,390లుగా ఉంది. నిందితుల నుంచి 433 మద్యంసీసాలు, రూ.10వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.1,69,130లు. సీఐ సుబ్బరాజు, ఎస్ఐలు ఖాదర్ భాషా, రవితేజ లతో పాటు ఐదుగురు సిబ్బందికి డి.ఎస్.పి రివార్డులు అందజేశారు.

## కదిరి బాబురావు ఉద్యాన కళాశాలలో ఫ్రెషర్స్‌డే



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు ఉద్యాన కళాశాలలో శుక్రవారం రాత్రి ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, సిబ్బంది, పలువురు పెద్దలు జ్యోతిప్రజ్వలన చేసి ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రారంభించారు. అనంతరం కదిరిపార్థసారధి మాట్లాడుతూ ఉద్యాన కళాశాలలో మొదటి సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ ఉద్యాన కళాశాలల్లో సాటిలేని మేటి విద్యాసంస్థలుగా కదిరిబాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు అంతేకాకుండా సువిశాలమైన మంచి వాతావరణంలో కళాశాలల తరగతి గదులు హాస్టల్ వసతులు అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది ప్రతివిద్యార్థిని కుటుంబసభ్యులుగా భవిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పిస్తున్నట్లు అంతేకాకుండా విద్యార్థులు జూనియర్స్ సీనియర్స్ అని తారతమ్యం లేకుండా సమన్వయంగా క్రమశిక్షణగా ఉండాలని ఉన్నతస్థాయిలో రాణించి యాజమాన్యానికి అధ్యాపకులకు కళాశాలకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకు రావాలని విద్యార్థులకు సంభందించి ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని విద్యార్థుల సంక్షేమం తమ భాద్యత అని కదిరిపార్థసారథి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది, షేక్ బుజ్జి(సర్పంచ్) మాజీ ఎంపిటిసి యం.వి.నారాయణరెడ్డి, ఎన్.నారాయణ, ఇ.మాధవరావు, సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ నుండి మార్చి 7వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 19 నుండి 45 సంవత్సరాల లోపు మహిళలు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని ఆసక్తి గలవారు ఈ ఫోన్ నెంబర్ 9573363141కు సంప్రదించమని కోరారు.

## టిడిపి నేత కుమార్తె నిశ్చితార్థ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ రియల్టర్ శ్రీరాం శ్రీనివాసులు రత్నకుమారి దంపతుల మూడవకుమార్తె సుస్మిత, వెంకట సాయి సుధీర్‌ల నిశ్చితార్థం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పామూరులోని పువ్వాడివారి కళ్యాణ మండపం నందు జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు, అభిమానులు పాల్గొని సుస్మిత వెంకటసాయిసుధీర్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.పురం, పామూరు మండలాలకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారస్తులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

## శివమాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు మాలధారణ చేసిన పలువురు శివస్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన టీడీపీ యువనేత సంగిశెట్టి శ్రీనివాసులు అశ్విని దంపతులు శనివారం భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాములు ప్రముఖ నాయకులు బిక్షదాతల కుటుంబ సభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించడం అభినందనీయమని సంగిశెట్టి శ్రీనివాసులు(వాసు) అశ్విని దంపతులకు పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు కలిగించాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో భోజనదాతలు, పలువురు నాయకులు, మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి అండగా ఎన్టీఆర్ భరోసా



చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని గవినివారిపాలెం గ్రామం, వేటపాలెం మసీద్ సెంటర్ నందు, చీరాల మున్సిపాలిటీలోని 9వ, 29వ వార్డ్ నందు 'ఎన్టీఆర్ భరోసా పథకం' కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారికి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కమిషనర్ రఘురాం, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ ఆజాద్ పీటర్, రమేష్, మహమ్మద్, నరాల తిరుపతి రాయుడు, మాసనం రాంబాబు, నాయ కులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ను ప్రారంభించిన గునుపూడి

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక శివాలయం ఎదురుగా ఉన్న ఐటీ క్లబ్ టీ షాప్ నందు జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్స్‌ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మోర బోయిన శ్రీనివాసులు ,షేక్ రసూల్, సామి రాజా, యాసీన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ జిలాని, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రు.15000 రెండవ బహు మతిగా రు.10000,మూడవ బహుమతి రు. 7000 చొప్పున గెలుపొందిన విజేతలకు ఇవ్వడం జరుగు తుందని నిర్వాహకులు తెలిపారు.

## దేవాలయాల ఈవోగా బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డి



పొదిలి మేజర్‌న్యూస్: పృద్ధులగిరి లక్ష్మీ నరసింహ స్వామి, స్థానిక పార్వతీ సమేత నిర్మామహేశ్వర దేవస్థానం కార్యనిర్వాక అధికారిగా శనివారం నర్రా నారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఈవో లీలా కృష్ణ సెలవుపై వెళ్ల డంతో ఆయన స్థానంలో నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మరో కొద్ది రోజుల్లో మహాశివరాత్రి పర్వదిన ఏర్పాట్లు ప్రారంభం కానున్న సందర్భంగా నూతనంగా ఈవో బాధ్యతలు స్వీకరించడంతో ఉత్సవాల ఏర్పాటుకు మార్గం సుగమం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న శ్రావణి దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పశువైద్యాధికారి కృష్ణమోహన్, కొనకనమిట్ల మండలం డిప్యూటీ తాసిల్దార్ అరుణ లు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం జిల్లా కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ధర్మపత్ని విజయగౌరిలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శ్రావణి వెంకటేశ్వర్లు దంపతులు కృష్ణమోహన్, అరుణ దంప తులకు పట్టు వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో కొనకొనమిట్ల, పొదిలి మండలాల రెవిన్యూశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులు, వృద్ధులకు అన్నదానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మానసిక, వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగులకు గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన బైనగారి రమేష్, కుమారుడు, మా నాన్న బైనగారి దేవయ్య జ్ఞాపకార్థం సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేశారు. వారానికి సరిపోయేందుకు కూరగాయలతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందించారు. ఆశ్రమంలోని వికలాంగులకు వివిధ రకాల పండ్లు పంచి పెట్టారు. తమ మధ్య జ్ఞాపకార్థం జరుపుకుని తమకు భోజనాలు వడ్డించిన బైనగారి రమేష్, కుమార్తె సుఖీభవ అంటూ దీవెనలు అందించారు.

# కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి: మురళీకృష్ణ

### టెన్త్ విద్యార్థులకు కమ్మవారి సేవా సంఘం స్టడీ మెటీరియల్, పరీక్షా సామగ్రి అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం సాయంత్రం ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య వారి విజ్ఞప్తి మేరకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ డిసిసిబి వారు రూపొందించిన స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రిని మండవ మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని అందచేశారు. ఈ సంద ర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉలిచి పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 2025 పబ్లిక్ పరీక్షలలో 500పైన మార్కులు ఎంత మంది విద్యా ర్థులు సాధిస్తే ఒక్కరికి రూ.25వేలు పాఠశాల అభి వృద్ధికి నిధులు ఇస్తానని, పాఠశాల అభివృద్ధికి ఎప్పుడూ సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పొగాకు ఉత్పత్తి దారులు సమాఖ్య మాజీ అధ్యక్షులు చుంచు శేషయ్య, దుగ్గినేని వెంకటరావు, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, పిల్లట్ల సుధాకర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరరావు, చుంచు సింగయ్య, ఎర్రంనేని వెంకట శేషయ్య, ఎర్రంనేని నరసింహారావు, చుంచు వాసుబాబు, నన్నపనేని వెంకటరావు, బోయిడి ఆంజనేయులు, మండవ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

### నివాళులర్పించిన ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.కిరణ్‌బాబు(50) శనివారం ఉదయం 7.15 సమ యంలో అనారోగ్య కారణంతో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించారు. అనంతరం కిరణ్ బాబు భౌతికకాయాన్ని ఒంగోలులోని జ్యక్రయ్య హాస్పిటల్ దగ్గరలో ఉన్న స్వగృహం వద్ద జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పూలమాలలతో నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య కారణాల వలన మరణించడం చాలా బాధాకరమని విషయమని తన విచారణను వ్యక్తపరిచారు. మృతి చెందిన హెడ్ కాని స్టేబుల్ కుటుంబాన్ని ఎస్పీ ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని నింపి, అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృత దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ క్రియలు నిర్వహించా లని ఎస్పీ సూచించారు. ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

# ముగిసిన 'జెస్కేలర్ జీరో ట్రస్ట్ క్లౌడ్ సెక్యూరిటీ' వర్క్‌షాప్



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణసాయి గాంధీగ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో ఇంజినీరింగ్ రెండవ సంవత్స రము చదువుతున్న సిఇసి విభాగాలకు చెందిన విద్యార్థులకు గత మూడు రోజులుగా 'జెస్కేలర్ జీరో ట్రస్ట్ క్లౌడ్ సెక్యూరిటీ' అను అంశముపై వర్క్‌షాపు నిర్వహించి నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శిద్దా హను మంతరావు తెలియ చేశారు. ఈ వర్క్‌షాప్‌కు శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎడ్యుస్కిల్స్‌లో పనిచేస్తున్న సాయి వెంకట్ రైజ్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు 'జెస్కేలర్ జీరో ట్రస్ట్ క్లౌడ్ సెక్యూరిటీ' అనే అంశముతో పాటు సెక్యూర్ యాక్సెస్ సర్వీస్ ఎడ్జ్, జీరో ట్రస్ట్ నెట్వర్క్ యాక్సెస్, సెక్యూర్ వెబ్ గేట్వే, క్లౌడ్ యాక్సెస్ సెక్యూరిటీ, క్లౌడ్ నేటివ్ అప్లికేషన్ ప్రొటెక్షన్ ప్లాట్‌ఫాంపై అవగాహన కల్పించినట్లుగా కళాశాల ట్రెజరర్ శిద్దా భరత్ తెలియచేశారు. ఈ వర్క్‌షాప్‌లో ఐటి, ఓటిని భద్రపరచడం సురక్షిత ఇంటర్నెట్ సదుపాయం (జియా) డేటా జెస్కేలర్ డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ వాటిని విశ్లేషించ టంలో శిక్షణ ఇచ్చినట్లు కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.సుబ్రహ్మణ్యం, సిఎస్ఇ విభాగాధిపతి ఐజాక్ పాల్, ఇంటర్నిప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.భారతి దేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలిరోజే 93 శాతం పెన్షన్లు పంపిణీ: ఎంపీడీవో



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం లోని 17 సచివాలయ పరిధిలో 6029 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5607 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 93 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. 17 సచివాలయాల పరిధిలో 422 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 15 మందికి, బూదవాడలో 32 మందికి, చంద్రపాడులో 22 మందికి, చినరావిపాడు లో 20 మందికి, దేవరపాలెంలో 45 మందికి, గాడిపర్తివారిపాలెంలో 15మందికి, గోను గుంటలో 29 మందికి, ఇలపావులూరు లో 20మందికి, కె.విపాలెంలో 47 మందికి, మంచి కలపాడులో 12 మందికి, నిప్పట్లపాడులో 18 మందికి, పి నాయుడు పాలెంలో 50 మందికి, పల్లామల్లిలో 41 మందికి, పులికొండలో 12 మందికి, ఆర్ ఎల్.పురంలో 41 మందికి, రామ చంద్రాపురంలో 29 మందికి, తొర్రగుడిపాడు సచి వాలయ పరిధిలో 15మందికి పెన్షన్లు పంపిణీ చేయా ల్సి ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలియజేశారు.

## పల్నాటి అంకమ్మ విగ్రహ ప్రతిష్టకు పటిష్ట భద్రత

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కటారిపాలెం బైపాస్ రోడ్డు కూడలి వద్ద గల శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం ఉదయం 9.30 గంటలకు పల్నాటి అంకమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం అన్న సమారాధన జరుగుతున్న సందర్భం గా వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు భద్రత ఏర్పాట్ల దృష్ట్యా ఆలయ నిర్వాహకులతో జరుగుతున్న కార్యక్రమం వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండేందుకు భద్రత కల్పిస్తున్నట్లు తెలుపుతూ, రద్దీలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది కనుక వచ్చిన భక్తులు తమ వస్తువుల విషయంలో తగు జాగ్రత్త వహించాలని, గుడి రోడ్డు మార్గంలో ఉంది కనుక రాకపోకల సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## భర్త చనిపోయిన నెలలోపు పింఛన్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామ పంచాయితీలో ఇటీవల షేక్ కాశిం సాహెబ్ మరణించారు ఆయన భార్య మౌలాబికి నెలలోపు కూటమి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయడం జరిగింది. శనివారం పెన్షన్ తీసుకున్న మౌలాలి కూటమి ప్రభుత్వంపై ఆనందం వ్యక్తపరిచారు. భర్త చనిపోయిన నెలరోజుల్లోనే ఇంటి వద్దకే పింఛన్ అందించటం నాలాంటి అభాగ్యులకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జేమ్స్, వెల్ఫేర్ హర్షవర్ధన్ రెడ్డి సర్వేయర్ బ్రహ్మయ్య, నందనవనం గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, 6వ వార్డు మెంబర్ సూరిశెట్టి వెంకట శివనరాయణ పాల్గొన్నారు.

## 5న ఒంగోలులో ఫీజు రీయంబర్స్‌మెంట్ పోరుబాట



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 5వ తేదీన ఒంగోలులో జరిగే ఫీజు రియంబర్ మెంట్ పోరుబాట కార్యక్రమం విజయవంతం చేపట్టాలని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ పేర్కొన్నారు. అయితే శనివారం సాయంత్రం కొండెపి నియోజక వర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో పోరుబాట కార్యక్రమంపై ఆవిష్కరణ చేపట్టినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మండలాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ పోరుబాట కార్యక్రమానికి జయప్రదం చేయాలని మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ పేర్కొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో బల్లికురవ రోడ్డుకు మోక్షం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సంతమాగులూరు బలి కొరవ గ్రామాల మధ్య సుమారు 17 కిలోమీటర్ల రోడ్డు గత ఐదు సంవత్సరాలుగా పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరుకుంది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి రోడ్డుకు నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన మంత్రి గొట్టిపాటిని సజ్జాపురం కొప్పరం కొప్పరపాలెం ఆయా గ్రామాల ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు

# పంచాయతీ కార్యదర్శులు ప్రోటోకాల్ పాటించాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గ్రామాలల్లో కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్ధే ధ్యేయంగా ప్రతి అధికారి పనిచేయాలని, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి వివిధశాఖ అధికారులు ప్రోటోకాల్ పాటించాలని ఎంపీపీ వాకా అరుణ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాలలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వాకా అరుణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వాకా అరుణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి అభివృద్ధి సాధించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖ చేపడుతున్నటువంటి అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు గ్రామస్థాయి రోడ్లు, సైడు కాలువలు నిర్మాణం తదితర అంశాలపై వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం నందు గతంలో



తీసుకొచ్చినటువంటి సమస్యలను మల్లవరం గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌సంఘం అధ్యక్షులు నారా వెంకట సుబ్బారెడ్డి తమ గ్రామంలోనే పంచాయతీలో చిన్న మల్లవరం నుంచి బోయపాటి వారి కుంటవరకు జిఎన్‌ఆర్ ఇజిఎస్ ద్వారా డొంక నందు జంగిల్ తొలగింపు బిల్లులు అడుగు తున్నా కూడా ఇవ్వట్లేదు అని ఏపీఓ ధనుంజయ వర్మను సభ పూర్వకంగా నిలదీయగా త్వరలోనే పనిచేసి పెడతామని చెబుతూ ఏపీఓ సమాధానం చెప్పడంతో గత సంవత్సరం నుంచి సర్వసభ్య సమావేశంలో గతంలో కూడా తమరకు తెలియ పరచిన కూడా పట్టించుకోవటం లేదని అన్నారు. సర్వసభ్య సమావేశము నందు సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డవరప్పాడు సర్పంచ్ బెజవాడ రాము, ఘడియాపూడి సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావులు, ఆరోగ్య శాఖ, పశు సంవర్థక శాఖ, రెవెన్యూ శాఖ, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ శాఖ, గ్రామ పంచాయతీల తీర్మానాలపై విమర్శలు చేశారు. సమావేశంలో మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అడిగినటువంటి ప్రశ్నలకు, సమస్యలకు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ వాకా అరుణ అధికారులను హెచ్చరించారు.



## విజయశ్రీలో జీర్ణకోశ వ్యాధులపై సదస్సు

ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయశ్రీలో జీర్ణకోశ వ్యాధులపై అవగాహన సదస్సు, పేదలకు దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సోసైటి, విజయశ్రీ హస్పిటల నిర్వాహకులు డా.డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్‌లో జీర్ణ కోశవ్యాధులపై, ఆహార నియమాలు గురించి అవగాహన కల్పించటం జరిగింది. ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీతో అందించే వైద్య పరీక్షలు 42 మంది ఉపాయోగించుకున్నారు. ప్రతి నెల 2వ శనివారం హెపటైటిస్ బి, సి వ్యాధులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయబడును, హెపటైటిస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేయబడునని తెలిపారు.

## శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం పరిధిలోని 2024-25లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 13వ టాలెంట్ టెస్ట్‌ను శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వెలిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ కరస్పాండెంట్ శ్యామల కాశిరెడ్డి తెలిపారు. టాలెంట్ టెస్ట్‌కు ఆరు మండలాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చు అని ఆయన తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడవ భాగం నుంచి రూ.10వేలు, నాలుగో బహుమతి రూ.7వేలు, ఐదో బహుమతి రూ.5వేలు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతి మండల స్థాయిలో టాలెంట్లో ఉపయోగించిన వారికి మినిమం రూ.2వేలు ఇస్తున్నారు ఈ అవకాశాన్ని ఆరు మండలాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## సిలోన్ కాలనీలో ఆక్రమణల తొలగింపు



వేటపాలెం, మేజర్ న్యూస్: దేశాయిపేట పంచాయితీ పరిధిలోని సిలోన్ కాలనీ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ఎటువంటి ఆక్రమణలు చేయరాదని తహశీల్దార్ పి.పార్వతి తెలిపారు. దేశాయిపేట పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 370లో 4.50 యూనిట్ల భూమి విద్యుత్తు శాఖకు, సిలోన్ కాలనీ కాంధీశికులకు కోర్టులో వివాదం జరుగుతుందని, అయితే ఈ ప్రాంతంలో సిలోన్ కాలనీవాసులు చిన్నచిన్న రేకుల షెడ్లు ఏర్పాటు చేయడంతో విద్యుత్తు శాఖ ఏఈ ఫిర్యాదు మేరకు పోలీసుల సహకారంతో ఇరుపక్షాలకు సంబంధించిన ఆక్రమణలను తొలగించారు. కార్యక్రమంలో ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# పారిశ్రామిక హబ్‌గా పశ్చిమ ప్రకాశం

**మొదటి పేజీ తరువాయి** తీసుకుంటుందని చెప్పారు. ఈ పరిశ్రమల స్థాపనకు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు కృషి అభినందనీయమన్నారు. లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు పరిశ్రములు స్థాపించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. లిడ్ క్యాప్ చైర్మెన్ మాట్లడుతూ పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఈరోజు లెదర్ పార్క్‌ను ఇక్కడ ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఈ పరిశ్రమ నిర్మాణానికి రూ.5.75 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ లెదర్ పార్క్ నిర్మాణానికి 25 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు ఆయన చెప్పారు. దీని ద్వారా ఇతర అనుబంధ పరిశ్రమలు కూడా ఇక్కడకు వచ్చే అవకాశం ఉందని మాణిక్యాలరావు చెప్పారు. ప్రభుత్వం కోరితే పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖలకు ఇక్కడి నుంచే బూట్లు, ఇతర లెదర్ వస్తువులు అందించేలా చూస్తామన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశం అభివృద్ధే లక్ష్యంగా జిల్లాలో మొట్ట మెదటిగా గిద్దలూరు నియోజకవర్గంలో ఈ పరిశ్రమను, దానికి అవసమైన రోడ్డును మంజూరు చేయించి ప్రారంభించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. చర్మకారులు, ఎస్సీ, ఎస్టీలు ఉన్న ఈ ప్రాంతంలో తోళ్ళను శుద్ధి చేసే యూనిట్‌ను స్థాపించి వారి అభివృద్ధికి మరింత తోట్పాటు నందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి రవికుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఏ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఈ.ఈ పి.భాస్కరబాబు, ఎంపిడివో ఎస్.వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఎం.ఆంజనేయులు పాల్గొన్నారు.







## ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ముప్పవరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి వివరించారు. వినతులను పూర్తిగా పరిశీలించి అర్జీదారులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కరి వెంకట సుబ్బారావు, యర్రం శ్రీనివాసరెడ్డి, బొరెడ్డి ఓబులరెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వై శ్రీనివాసరావు, అల్లం నేని బ్రహ్మానందస్వామి, జేకేసి, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, చిన్న ఆది రెడ్డి, వలి, మాగులూరి రమేష్ బాబు, ఉన్నం రవి, చౌదరి బాబు, త్రివేణి బాబు, పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆధునీకరించిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ది ప్రకాశం జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ సొసైటిచే ఒంగోలులోని రామ్‌నగర్ 1వ లైన్‌లో ఆధునీకరించిన భవనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ఎస్ఎన్‌పాడు శాసనసభ్యులు బీఎన్ విజయ కుమార్ పాల్గొన్నారు. ముందుగా అసోసియేషన్ సభ్యులు అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిగింది.

## డిప్యూటీ సీఎం చిత్రపటం ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటో కనిపించడం లేదని, అలాంటి ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా సిఎం చంద్రబాబు ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం ఫోటో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జీవో ద్వారా ఆదేశాలిచ్చిందని, తప్పనిసరిగా పాటించాలని జనసేన నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి లేఖ ద్వారా వివరించారు. జిల్లాలోని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం ఫోటోలు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఒంగోలులోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే తంతు కొనసాగుతుందని వివరించారు.

## కాపు కార్పొరేషన్ దరఖాస్తులు స్వీకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కెనరా బ్యాంక్ పరిధి లోని పంచాయతీలకు చెందిన కాపుల రుణాల మంజూరుకు అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1వ తేదీ శనివారం ఉదయం నుండి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక్క యూనిట్ ధర రెండు లక్షల రూపాయలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఓబిఎమ్ఎమ్ఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కెనరా బ్యాంకు పరిధిలోని గ్రామాలకు చెందిన కాపులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం మీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## 29వ ప్రతిష్ట వార్షికోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కొత్త బస్ స్టేషన్ వద్ద గల శ్రీ శిరిడి సాయిబాబా వారి దేవాలయంలో బాబా వారి విగ్రహ ప్రతిష్ట జరిపి 29 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా శనివారము 01-02-2025 ఉదయం నుండి 19-02-25 (బుధవారం) వరకు భిక్షాటన కార్యక్రమం జరుగునని అనంతరం 13-02-25 నుండి 20-02-25 వరకు స్వామివారి కార్యక్రమములు (గురువారం) ఉదయం అఖండ దీప స్థాపన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దంపతులచే ప్రారంభించబడును. అఖండ నామ సప్తాహం, కుంకుమార్చన, లలిత సహస్రనామము, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష తులసి దళార్చన, కర్పూర హారతి, ప్రత్యేక అభిషేకము, మధ్యాహ్న హారతి, నారాయణ సేవ (అన్నసంతర్పణ ) బాబా నగరోత్సవము, అఖండ నామ సప్తాహం జరుగునని బాపట్ల శ్రీ శిరిడి సాయిబాబా సేవా సమితి సభ్యులు శనివారము విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

## నల్లమోతు శీనుకి రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ సత్య ఘననివాళి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావగూడూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నల్లమోతు శీను అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం దశదిన కర్మ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నల్లమోతు శీను చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నల్లమోతు శీను మన మధ్యలో లేకపోవడం బాధాకరమైన విషయమని వాళ్ళ కుటుంబానికి పార్టీ అండదండలు ఉంటాయని ఎప్పుడైనా సహాయ సహకారాలు కూడా అందిస్తామని దామరసత్య భరోసా కల్పించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ చదలవాడ బ్రహ్మేంద్ర, టిడిపి గ్రామ నాయకుడు కంచల రామకృష్ణ పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎరిక్షన్‌బాబు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని శివాపురం గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఒంగోలు బస్టాండులో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమారావు అంబేద్కర్ విగ్రహానికి ప్రతి నెల ఒకటో తారీఖున పూల మాలలు వేసే కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.భారతదేశంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగాలని ఆయన కుటుంబాన్ని పణంగా పెట్టి మన దేశానికి రాజ్యాంగాన్ని రచించారని అందరివాడు అంబేద్కర్ అన్నారు .ఆయన వారసులుగా మనం ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిఇటి ఉపాధ్యాయులు పాప బత్తిని నారయ్య ,అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యరజాల బాల నారాయణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, బీసీ నాయకులు చెరుకూరి చినకాశయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య, సర్పంచ్ కూడలి అరుణ, దశరథ, కుందుర్తి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ పోస్ట్ మ్యాన్ కుడారి కొండయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్, దారా మాలకొండయ్య, కనిగిరి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల అధిక ధరల విక్రయాలను నియంత్రించాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఆరుగాలం కష్టపడి పనిచేయడంతో పాటు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండించే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకపోయిన త్రిపురాంతకం మండలంలోని కొన్ని గ్రామాల్లో ఎరువుల దుకాణదారులు 50 కిలోల ఎరువుల బస్తాలు 1350కి విక్రయించాల్సి ఉండగా 1550 విక్రయిస్తున్న అధిక ధరలకు అమ్ముతున్న వారిపై ఎలాంటి చర్యలు లేవు ఈ సీజన్లో ప్రతి పేదవాడికి పని కల్పించిన రైతు పండించిన పంటకు ప్రభుత్వం మిరపమొక్కజొన్న పొగాకు లాంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు గ్రామాలు వదిలి వలస బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా సిపిఐ రైతు సంఘం నాయకుడు దేవండ్ల శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. మిరపకాయలు కోసేందుకు కూలీలకు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున చెల్లించి ఎండలో ఆర బోసిన మిరపకాయలను మంచి ఎర్రకాయలను గ్రేట్ చేసిన కూలి మనిషికి రెండు వందలు ఇచ్చి గుంటూరు మిర్చి యార్డుకు తోల్తే క్వింటాలు 10 వేలనుండి 14 వేల రూపాయల ధర పలకడంతో రైతులు బ్యాంకుల్లో ప్రైవేట్ వ్యక్తుల వద్ద తెచ్చిన అప్పులు తీర్చలేక పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతున్నాయని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాల్లో ఎరువులను అధిగతరులకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు సిపిఐ నాయకులు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# యానాదులకు జాబ్ కార్డులు మంజూరు చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏరువారిపల్లి గ్రామంలో యానాది కులానికి చెందిన పేదలకు, వ్యవసాయ కూలీలకు జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలు సమస్యల పరిశీలన కొరకై గ్రామాన్ని పరిశీలించగా గ్రామంలో ఉన్నటువంటి యానాదులకు ఉపాధి పథకం అందటం లేదని యానాదులు తెలిపినట్టు వివరించారు. సుమారు 25 కుటుంబాలకు చెందినటువంటి యానాదులకు జాబ్ కార్డులు లేవని మొత్తం యానాదులులలో 47 కుటుంబాలకు వ్యవసాయ భూమి లేదని 20 కుటుంబాలకు పక్కా గృహాలు లేవని తమ పరిశీలనలో వెల్లడైందని చెప్పారు. వ్యవసాయ పనులు సంవత్సరంలో మూడు నెలలు మించి దొరకటం లేదని మిగతా ఖాళీ సమయంలో గతంలో వాగుల ఆధారం చేసుకుని చాపలు పట్టుకుంటూ జీవనం సాగించేవారని ప్రస్తుతం వాగులు పూర్తిగా అడుగంటి పోవడంతో వ్యవసాయ పనులు లేక వలసలు పోతున్నారని ఉపాధి హామీ పని కల్పిస్తే వలసలు నివారించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక కార్యకర్తలు తాతపూడి ఆదెయ్య, మాలకొండయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోవిలంపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతినెలా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం శనివారం మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీలో టిడిపి సీనియర్ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందులో భాగంగా ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీమేరకు పింఛన్ వెయ్యి రూపాయలు పెంచి నాలుగువేల రూపాయలు ఒకటవ తేది అందించడం నిదర్శనమని చారిత్రక విజయాన్ని అందించిన రాష్ట్రప్రజలకు ప్రజాసంక్షేమ పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా టిడిపి ఉమ్మడి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా పలువురికి పింఛన్ నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, పలువురు కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ విజయవంతం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీల 24 గ్రామాలలో ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 95శాతం పూర్తి చేసినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ విజయవంతం చేయడమే తన లక్ష్యమని ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది ద్వారా ఈ పెన్షన్ పంపిణీ చేపడుతున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

## మహాశివరాత్రి తిరణాళ్ళపై సమీక్ష సమావేశం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో వేచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాళ్ళ(మహాశివరాత్రి) ఈనెల 26వ తేదీన జరుగుతుంది. ఈ మహాశివరాత్రిన విజయవంతం చేయటం కోసం ఆర్డీవో రామలక్ష్మి, డి.ఎస్.పి ల ఆధ్వర్యంలో రేపల్లె ఆర్డీవో కార్యాలయం లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు అని దేవస్థానం ఈవో అశోక్ కుమార్ పత్రిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా రహదారులను అభివృద్ధి పరచాలని వారి దృష్టికి తీసుకువెళ్లామని ఆయన తెలిపారు. మరికొన్ని సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లినట్టు ఆయన తెలిపారు. ఆర్డీవో, డి.ఎస్.పి లు మహాశి వరాత్రి విజయవంతం చేయాల్సిన బా ధ్యత అందరి పైన ఉంది అంటూ, అధికారులకు కొన్ని సూచనలు చేశారు అని ఆయన తెలిపారు. రెండు సమా వేశం ఈనెల 15వ తారీఖున దేవస్థాన ప్రాంగణ ంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పలు శాఖల కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## మణికేశ్వరంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారుల విచారణ



అద్దంకి, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ జలాశయం నిర్వాసిత గ్రామం మణికేశ్వరంలో శనివారం ఉదయం ప్రాజెక్టు అధికారులు విచారణ జరిపారు. గత నెలలో అద్దంకి రెవిన్యూ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో 23 మంది గ్రామస్తులు తమకు పట్టాలు అందలేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. శనివారం గ్రామానికి వచ్చిన స్పెషల్ ఆర్ ఐ నాగేశ్వరి, శ్రీదేవిలు అర్జీదారులను విచారణ చేశారు. సామాజిక ఆర్థిక సర్వేలో తమ పేర్లు ఉండి, పట్టా లబ్దిదారుల జాబితాలో తమ పేర్లు ఉన్నప్పటికీ స్థానిక రాజకీయాల కారణంగా పట్టాలు ఇవ్వలేదని లబ్దిదారులు వివరించారు. ఆమేరకు నివేది కను ప్రత్యేక ఉప కలెక్టర్ కు నివేదిస్తామని నాగేశ్వరి, శ్రీదేవిలు చెప్పారు. ఐటీడీపీ.నేత షేక్ కరిముల్లా, బడావలి, మేకల ఆదినారాయణ, రఫీ, మ్యాథ్యూస్, ఈసువలి, సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లీలా భవాని అన్న సత్రం క్యాలెండర్ ఆవిష్కరించిన ఆనందబాబు



భట్టిప్రోలు,మేనేజర్ న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా గోవాడ పుణ్యక్షేత్రానికి విచ్చేస్తున్న అనేకమంది భక్తులకు భోజన వసతి కల్పిస్తున్న లీలా భవాని పద్మశాలీయ అన్న సత్రం నిర్వాహకుల కృషి అభినందనీయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.రానున్న శివరాత్రి సందర్భంగా సత్రం కమిటీ అధ్యక్షులు మాచర్ల నాగరాజు అధ్యర్యంలో మాజీ మంత్రి,శాసనస భ్యులు ఆనందబాబుచే అన్నసత్రం క్యాలెండర్ ను అవిస్కరిం చారు.ఈ కార్యక్రమం లో ముమ్మనేని వెంకటసుబ్బ య్య,తూ నుగుంట్ల సాయిబాబా, వామనపల్లి కోటేశ్వర రావు,దీపాల శివ ప్రసాద్,జొన్నదుల మణి,ఓంకార్ ప్రసాద్,పి రామకృష్ణ, జొన్నదుల మహేష్,టీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి మానవత్వం సామాజిక సేవ ఆభరణాలు ధరించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: యాచుకులకు భోజనం దుప్పట్లు పంపిణీ చేసిన బాపట్ల అడిషనల్ ఎస్పి. సుదీర్ఘ అను భవం ఉన్న అధికారిగా ప్రశంసలు పొందుతూ వృత్తిలో రాజీ పడకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవలో మానవత్వం చూపుతూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్న సీనియర్ అధికారి బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి పి విటలేశ్వర్ బాపట్ల పట్టణంలో ఉన్న శివాలయం దగ్గర ఉన్న యాచుకులకు శనివారం సాయంత్రం భోజనం దుప్పట్లను పంపిణీ చేశారు.వారి వెంట ఏవో బిల్ల శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.



జె.పంగులూరు మండలం, ముప్పవరం పార్టీ కార్యాలయంలో 19 మంది దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

# ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరచవద్దు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ పిలుపుమేరకు గిద్దలూరు పట్టణంలోనితహసీల్దార్ కార్యాలయం దగ్గర శనివారం సంస్కరణల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసే నిర్ణయాలను ఉపసంహరించుకో వాలని ఏ.పి.టీ.ఎఫ్ గిద్దలూరు, విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.పి.టీ.ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లా శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ జిల్లా అకడమిక్ కమిటీ సభ్యులు డి.వెంకటేశ్వర్లు, ఏ.పి.టీ.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టీ.పాండురంగస్వామి, ఏ.పి.టీ.ఎఫ్, జిల్లా కార్యదర్శి జి.పాండు మాట్లాడుతూ జీవో 117తో ప్రాథమిక విద్య పూర్తిగా నాశనమైనదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు 117 జీవోను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను ఆదర్శ పాఠశాలల పేరుతో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వేరే పాఠశాలకు తరలించడానికి రంగం సిద్ధం చేసిందని వారు విమర్శించారు. ప్రతి కిలోమీటర్‌కు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతులలో 60 మంది విద్యార్థులు పైబడిన పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చాలని, మిగిలిన ప్రాథమికోన్నత పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో తరగతికి 45 మంది విద్యార్థుల వద్ద రెండో సెక్షన్ చేసి ఉన్నత పాఠశాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన 16,347 ఉపాధ్యాయ పోస్టులను టెట్, ఎస్సీ వర్గీకరణను సాకుగా చూపించి డీఎస్సీ ని కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే డీఎస్సీని నిర్వహించి నూతన నియామకాలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో గిద్దలూరు ఏ.పి.టీ.ఎఫ్ అధ్యక్షులు బి.దేవసహాయం, గౌరవ అధ్యక్షులు ఎస్.కె.ఖాదర్ వలి, ఏ.పి.టీ.ఎఫ్ నాయకులు ఎమ్.వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ హర్షణీయం: పి.వి.కృష్ణారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశవ్యాప్తంగా వరుసగా ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే విధంగా ఉందని మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైనటువంటి గ్రామాల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో దేశంలోని గ్రామాలు పట్టణాలు నగరాలు అభివృద్ధి చెందే విధంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ నందు గరీబ్ యూత్ అన్నదాత నారీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. సబ్ కాసాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చేపట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారా యని చెప్పారు. భారత్ అధిక వృద్ధి సాధిస్తున్న దేశంగా నిలిచిందని అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ గద్దెనెక్కిన తరువాత దేశం ముందుకు వెళ్లే దిశగా అన్ని విధాల కృషి చేస్తుందని మళ్లీమళ్లీ మనం భారతీయ జనతా పార్టీ నే గద్దెనెక్కించాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్ తదితర నాయకులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు.

# ఆరోగ్య పశు వైద్యశిబిరం విజయవంతం: జె.శ్రావణి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 20 తేది నుంచి 31వ తేదీ వరకు మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలో గాను 24 గ్రామాలు ఉన్న ఉచితంగా పశు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించినట్టు జరుగుమల్లి పశు వైద్య అధికారిణి జె.శ్రావణి పేర్కొన్నారు. శనివారం తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పశువులకు, దూడలకు, మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందన్నారు. ఈ క్యాంపు పెట్టడం వల్ల చాలా ఉపయోగకరమని మరోసారి గుర్తు చేశారు. అయితే ఈ మండలంలో 15 సచివాలయాలు ఉన్నాయని అందులో ప్రతి సచివాలయానికి వెటర్నరీ సంచార్కులు అందుబాటులో ఉంటారని పశువులకు సంబంధించి ఎటువంటి అయినా రోగాలు పంపించినప్పుడు తమకు సమాచారం అందించాలని అందుబాటులో ఉంటామని వైద్య సేవలు అందిస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేపట్టిన ఆయా గ్రామా రైతులకు సచివాలయ సంచాలకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలంలో వసతిగదుల నిర్మాణానికి చీరాల వాకర్స్ చేయూత



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్ఆర్‌పియం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరాలలో 8 సంవత్సరాల క్రితం స్థాపించబడి రూ.15వేల మంది సేవకులతో విరాజిల్లుతూ అనేక రాష్ట్రాలలో సేవలు అందిస్తున్న శ్రీ భ్రమరాంబికా సేవా సమితి ట్రస్టు, చీరాల అధ్యక్షుల వారికి శ్రీశైలం నందు భక్తుల సౌకర్యార్థం వసతి గదుల నిర్మాణానికి శ్రీశైలం దేవస్థానం వారు 50 సెంట్ల స్థలాన్ని కేటాయించి, సదరు భవన నిర్మాణానికి 50 లక్షలు రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించ వలసినదిగా కోరియున్నారు. రూ.40 లక్షలు రూపాయలు వసూలు అయినది. కొరవ డబ్బులకు,ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, యంవిఎస్ మహాలక్ష్మి వాకింగ్ సభ్యులను గ్రౌండ్‌నకు వచ్చి సహాయం చేయమని కోరగా, మా వాకింగ్ సభ్యులు గుద్దంటి రమేష్ బాబు, వంగర పూర్ణచంద్రరావు, చెక్క చెన్న నారాయణ ఒక్కొక్కరు రూ.25,116ల చొప్పున రూ.75,348 లు డొనేషన్ అందజేసినారు.కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, వీరాంజనేయులు, తిరుపతిరావు, సుబ్బారావు, రామారావు, శ్రీకృష్ణ ప్రసాద్, రవి, భాస్కర్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట

దొనకొండ, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్‌లో సంక్షేమనికి పెద్ద పీట వేశారని పేదల పెన్నిధి నరేంద్రమోడి దేశంలోని పేదలు యువత రైతులకు ఈ బడ్జెట్ ఎంతో మేలు చేస్తుంది. దొనకొండ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రొడ్డ వెంకట్రామయ్య అన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత పెంచి యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే బడ్జెట్ ఇది బిజెపి ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనం అన్నారు.

## ఫించన్ డబ్బులు చోరీ

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల ంలోని పెద్దన్నపాలెం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రంగారెడ్డి పింఛన్లు పంచేందుకు తన స్వగ్రామం చందవరం నుంచి ద్విచక్రవా హనంపై వెళ్తుండగా దొనకొండ మండ లంలోని బాదాపురం సమీపంలో గుర్తు తెలియని దుండగులు అతని కొట్టి ఫించన్ డబ్బులు రూ.268000లు తీసు కువెళ్ళారు. సంఘటన స్థలాన్ని త్రిపురాం తకం సీఐ అస్సన్ పరిశీలించి కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కిమ్స్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం




ఒంగోలు, మేజర్‌న్యూస్: 55 సవత్స రాలు గల మహిళా కుడి కనుగుడ్డు పక్కకి జరిగిపోయి వాపుకి గురై విపరీ తంగా బాధ పడుతూ కిమ్స్ హాస్పటల్‌కి (ఓ.పి)కీ రావడం జరిగింది. ఇ.ఎన్.టి సర్జన్ డాక్టర్ కొనగళ్ల కార్తీక్ అన్నీ పరీక్షలు నిర్వహించి ఆమెకు ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ (కణితి) అను అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. మ్యూకోసీల్స్ సాధారణమై నప్పటికీ, ఇవి కన్నులోకి విస్తరించి దృష్టి కోల్పోయే ప్రమాదం చాల అరుదుగా ఉంటుంది. ఇలాంటి వ్యాధికి మేజర్ కొత తో కుడినా సర్జరీ అవసరం కానీ డాక్టర్ కార్తీక్ అత్యాధునికమైన ఎండో స్కోపీ పరికరంతో ఎటువంటి కొత లేకుండా చికిత్స నిర్వహించారు. ఎందు కనగా ఓపెన్ సర్జరీ చేసినట్లుయితే కన్ను విడిపోయి, నరాలు తెగిపోయి కనుచూపు పోయే ప్రమాదం ఉందని డాక్టర్ పేషెంట్‌కీ తెలిపారు. పేషెంట్ అంగీకారాలతో ఈ ఆరుదైనా సర్జరీ డా.కార్తీక్ సమర్థవంతంగా నిర్వహిం చారు. ఇలాంటి చికిత్స మెట్రోపాలిటన్ నగరాల్లోని ఆసుపత్రుల్లో మాత్రమే చేయగలరని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.శ్రీహరి రెడ్డి తెలియజేశారు. ఇలాంటి చికిత్స ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్‌లో చేసినందుకు గర్వకారణంగా ఉందనీ తేలిపారు. ఈ శస్త్ర చికిత్స విజయవం తంగా అయినందుకు డాక్టర్ కార్తీక్ ఆనందం వ్యక్తం చేసారు. ఈ చికిత్సకు సహకరించిన వైద్య బృందంకి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అరుదైన వైద్య సేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు ఉంటాయని ఇ.డి. టి.గిరినాయుడు తెలిపారు. కిమ్స్ హాస్పటల్స్ సి.ఓ.ఓ. కె.అంకిరెడ్డి సర్జరీని విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# తహసీల్దార్‌ను సన్మానించిన రేషన్ డీలర్స్ అసోసియేషన్

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ తాసిల్దారుగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకటకృష్ణ చేతుల మీదుగా అవార్డు పొందిన స్థానిక తాసిల్దార్ కే రవి బాబును మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానిం చారు మండలానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయ కులు జూటూరి ఆదినారాయణ కొండలు తదితరులు పాల్గొన్నారు

